# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన అధికారులు 2

సంపుటి : 01 | సంచిక : 251 | వరంగల్ | శనివారం, 04 జులై 2026 | పేజీలు : 02



# విద్యా ప్రమాణాలలో జనగామ ఆదర్శం

- అకాడమిక్ ఎక్సలెన్స్‌కు సమగ్ర కార్యాచరణ
- జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు, జాతీయ విద్యా విధానం-2020 (NEP-2020) లక్ష్యాలకు అనుగుణంగా 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా అకాడమిక్ ఎక్సలెన్స్ ఇనిషియేటివ్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. జిల్లా అకాడమిక్ & అసెస్‌మెంట్ గవర్నెన్స్ ఫ్రేమ్ వర్క్, జిల్లా అకాడమిక్ ఫ్రేమ్ వర్క్, జిల్లా అసెస్‌మెంట్ టూల్ కిట్ అనే మూడు సమగ్ర మార్గదర్శక పత్రాలను రూపొందించారు. ఈ పత్రాల ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, అభ్యాసం, మూల్యాంకనం, పర్యవేక్షణ వ్యవస్థలను ఒకే విధానంలో అమలు చేయడం, విద్యార్థుల్లో భావనాత్మక అవగాహన, శాస్త్రీయ దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్ణయించారు. ఈ అకాడమిక్ ఫ్రేమ్ వర్క్ జాతీయ విద్యా విధానం-2020, NCF-SE-2023, SCERT తెలంగాణ మార్గదర్శకాలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE), Competency Based Education, PARAKH సిఫార్సులను సమన్వయం చేస్తూ రూపొందించడం జరిగింది.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించాలి**


ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన నిరుపేదలకు పక్కా ఇళ్లు అందేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, గ్రౌండింగ్, స్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్ పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# గౌడ సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కల్లు గీత కార్మికుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వృత్తి నిర్వహణలో ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, జనగామ జిల్లా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన గౌడ సోదరులకు రక్ష కిట్లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడ సోదరులు తమ వృత్తి నిర్వహణలో ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి చెట్లపైకి ఎక్కి పని చేస్తుంటారని, అలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో వారి ప్రాణాలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను అందజేస్తోందన్నారు. ఈ రక్ష కిట్లు కార్మికుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ముఖ్యమంత్రి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వృత్తి వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్థుల అభ్యున్నతి కోసం శిక్షణ కార్యక్రమాలు, భద్రతా పరికరాల పంపిణీ, ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందన్నారు. వృత్తి ఆధారిత కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కల్లు గీత కార్మికులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రక్ష కిట్లను వినియోగించాలని, తమ ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.రక్ష కిట్లు అందుకున్న గౌడ సోదరులు తమ భద్రత కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ DBCDO నరసింహారావు, జనగామ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ అంజి రెడ్డి, సీఐ సంతోష్ రెడ్డి, ఎస్సై పద్మ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంజుల, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోగు శ్రీనివాస్, సురేష్ నాయక్, రాజేష్ నాయక్, పులి గణేష్ గౌడ్, ఎండి. మదార్, పలు గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, కల్లు గీత కార్మికులు, కార్యకర్తలు గౌడ సోదరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడి ప్రవీణ్ భవాని దంపతుల కుమారుడు, కుమార్తె తొలి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించగా. ఈ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయించి, వారికి ఆశీస్సులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## జర్నలిస్ట్ లక్ష్మణ్‌కు ఏఎంసీ చైర్మన్ నివాళి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ రాపోలు లక్ష్మణ్ చిత్రపటానికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాపోలు లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బైరు భార్గవ్, మెరుగు మల్లేష్ గౌడ్, కామారపు సునీల్ కుమార్ పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలించిన సీఈఓ కార్యాలయ అధికారులు

**పాలకుర్తి వాణి, జనగామ :** పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని సీఈఓ కార్యాలయ ప్రత్యేక బృందం ప్రతినిధి పద్మావతి అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (CEO), తెలంగాణ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక బృందం శుక్రవారం, జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌జీడీసీ పద్మావతి నేతృత్వంలోని ప్రత్యేక బృందం జనగామ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 254, 259, 270 పరిధులతో పాటు ఘనపూర్ (స్టేషన్) మండలంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 111, 116 పరిధిలో జరుగుతోన్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఇంటింటి సర్వే, బీఎల్ఓలు నిర్వహిస్తోన్న విధులు, ఓటర్లకు అందిస్తున్న అవగాహనను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని బృందం ప్రతినిధి సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఫారాల పంపిణీ పూర్తి చేయాలని, ఫారాలను సక్రమంగా నింపేలా అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల వివరాలను నమోదు చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని, ప్రతి వివరాన్ని సంబంధిత ఆధారాలతో ధృవీకరించి నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు (లేదా) ద్వంద్వ నమోదులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓ యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ, క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రత్యేక బృందం పలు ఇళ్లను సందర్శించి, ఓటర్లతో నేరుగా మాట్లాడి, ఫారాలు అందాయా? సర్వే నిర్వహించారా? వివరాల పూరింపు సక్రమంగా చేశారా? అనే అంశాలపై ఆరా తీశారు. అలాగే ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఈ పరిశీలనలో జనగామ ఈఆర్ఓ, ఆర్డీఓ గోపీరాం, ఏఈఆర్ఓ తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) ఈఆర్ఓ, ఆర్డీఓ కిరణ్ ప్రకాష్, ఏఈఆర్ఓ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341